క్లుప్తంగా

గజ్జలమ్మ దేవికి పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కుంటాల: మండల కేంద్రంలో గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి ఆలయాల్లో ఆది వారం భక్తుల సందడి నెలకొంది. గజ్జలమ్మదేవికి అభిషేకం, అలంకరణ, పల్లకిసేవ నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కుంటాల: మండలంలోని కల్లూర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం 20 మంది పేద వృద్ధులకు దు ప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వాటోలి ముత్యం, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

రాములోరి అక్షింతలు అందజేత



అక్షింతలు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

కుంటాల: మండలకేంద్రంలోని శ్రీకృష్ణ ఆలయంలో భక్తులకు ఆదివారం శ్రీరాములోరి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్చకుడు శ్రీకాంత్, శ్రీరామ జన్మభూమితీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు కొత్తకాపు నారాయణ, భుజంగం గణపతి, తాటి శివ, రమణ, గజేందర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు

సోన్: మండలంలోని న్యూబొప్పారం గ్రా మంలో బీజేపీ నాయకులు దావ సాయన్న తండ్రి పెద్ద మల్లయ్య, వెంకట్‌రాంరెడ్డి అనా రోగ్యంతో మృతి చెందారు. ఆదివారం బాధిత కుటుంబసభ్యులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి పరామర్శించారు. పార్లమెంటు కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్, దళితా మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సా గర్, సరికెల గంగన్న, ఎంపీటీసీ అంకుల్ నాగయ్య, గంగన్న, రచ్చ మల్లేశ్ తదితరులు ఉన్నారు.

పేదింటి యువతి పెళ్లికి సాయం

భైంసాటౌన్: పట్టణంలోని ఓవైసీనగర్‌కు చెందిన తల్లిదండ్రులు లేని ఓ ఆడబిడ్డ పెళ్లికి మంగయి సందీప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.ఐదు వేలను ఆర్థికసాయంగా అందజేశారు. మెట్టెలు, వెండి ఆభరణాల కోసం నగదు అందించినట్లు ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఫౌండేషన్ సభ్యులు హైమద్, భోజరాంపటేల్, ఎం, సోహెల్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో వేడుకలు



ఆభరణాల ఊరేగింపులో భక్తులు

సోన్: మండలంలోని కడ్తాల్ గ్రామంలోని శ్రీ ధర్మశాస్త ఆలయంలో ఆదివారం సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణ, శరణుఘోషతో ప్రాంగణం మారుమోగింది. ఉదయం సుప్రభాత సేవ అనంతరం అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహం, ఆభరణాలను పల్లకిలో ఉంచి ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. అనంతరం స్వామివారిని ఆభరణాలతో అలకరించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ గురుస్వామి నర్సారెడ్డి, ట్రస్టు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడి పూజ

ఖానాపూర్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం ఆలయ అర్చకులు నర్రని తీశ్, జగన్నాథం విజయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహాప డిపూజ నిర్వహించి స్వాముల మూల విరాట్, లలితా పరమేశ్వరి అమ్మవారి మూల విరాట్‌ను పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అడిదెల రాజన్న, సట్ల శంకర్, గొనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాగుల్లో ఇసుక 'తోడే'ళ్లు

- ఖానాపూర్, పెంబి మండలాల్లో
- జోరుగా అక్రమ దందా
- చేలల్లో డంప్ చేసి విక్రయాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- చోద్యం చూస్తున్న అధికారులు
- ఎమ్మెల్యే హెచ్చరించినా.. మారని తీరు



ఖానాపూర్ తెలంగాణచౌక్‌లో ట్రాక్టర్‌లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక



ఖానాపూర్: ఎర్వచింతల్‌లో రోడ్డు పక్కన అక్రమ ఇసుక నిల్వలు

ఖానాపూర్: ఖానాపూర్, పెంబి మండలాల్లో అక్రమంగా ఇసుక దందా సాగుతోంది. ప్రభుత్వ అనుమతుల్లేకుండా కొందరు అక్రమార్కులు వాగులు, వంకలు, ఒర్రెల నుంచి జోరుగా ఇసుకను తరలించి గ్రామాల్లో డంప్ చేస్తున్నారు. అనంతరం గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తూ.. రూ.లక్షలు అర్జిస్తున్నారు. కొద్ది నెలలుగా ఈ తతంగం జరుగుతున్నా.. అటువైపు అధికారులు, పాలకులు కన్నెత్తి చూడటం లేదు.

యథేచ్ఛగా తరలింపు..

వాగుల్లో ఇసుక తవ్వడమే కాకుండా ప్రధాన రోడ్డు మీదుగానే రోజంతా ట్రాక్టర్లలో యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇంకొందరు డంప్ చేసిన ఇసుకను తెల్లవారుజామున, సాయంత్రం, రాత్రి మసక చీకటిలో గమ్యస్థానాలైనా ఖానాపూర్, మామడ, నిర్మల్ వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ దందాపై ఆయా శాఖల అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తుండటంపై పలు విమర్శలకు తావిస్తుంది.

ఊరూరా దందా..

ఖానాపూర్, పెంబి మండలాల మధ్య రాజూరా శివారులోని పల్కేరు వాగు, ఖానాపూర్ మండలంలోని ఎర్వచింతల్, బీర్నంది గ్రామాల సమీపంలోని కడెంవాగు, బల్లివాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారు. పట్టణంతోపాటు బాదన్‌కుర్తి సమీపంలోని గోదావరి తీరం నుంచి ఇసుకను భారీగా ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. పలు గ్రామాల్లో వీడీసీలు అనధికార టెండర్లు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీంతో ఇదే అదునుగా భావిస్తున్న ఇసుక ట్రాక్టర్ల నిర్వాహకులు ఇసుకను అధిక ధరలకు విక్రయించి అందిన కాడికి దండుకుంటున్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు..

అక్రమ రవాణాపై రెవెన్యూ, పోలీసు, అటవీ, మైనింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని ఇటీవల పట్టణంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా సహించబోమని.. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కానీ ఆయా శాఖల అధికారులు ఇవేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

డంప్‌ల ఏర్పాటు..

అక్రమంగా తరలించిన ఇసుకను ఎప్పటికప్పుడు విక్రయించడంతోపాటు గ్రామ శివార్లు, పంటచేలల్లో నిల్వ చేస్తున్నారు. పలు గ్రామాల్లోనైతే ప్రధాన రహదారులపైనే కుప్పలుగా పోస్తున్నారు. అవసరం ఉన్నవారు ఫోన్ చేయగానే ట్రాక్టర్లలో తీసుకెళ్లి పోస్తున్నారు.

ఖానాపూర్ మండలంలోని ఎర్వచింతల్, బీర్నంది, తర్లపాడ్, పాతఎల్లాపూర్, ఖానాపూర్ వంటి ప్రాంతాల్లో ఈ డంప్‌లు అధికంగా చేస్తున్నారు. అయినప్పటికీ ఆ డంప్‌లను స్వాధీనం చేసుకోవడం, శాఖపరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. గతంలోనూ పలు గ్రామాల్లోని డంప్‌లకు నోటీసులు ఇచ్చిన అధికారులు తర్వాత మౌనంగా ఉండిపోయారు.

పడిపోతున్న భూగర్భజలాలు..

వాగులు, వంకల నుంచి ఇసుక తరలించడం ద్వారా నీటినిల్వలు పడిపోయి భూగర్భజలాలు తగ్గుతాయని పలువురు పేర్కొంటున్నారు. ఇసుక దందా సాగుతున్న ఆయా శాఖల అధికారులు పట్టించుకోకపోవడం.. విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా భూగర్భగనులు, మైనింగ్, రెవెన్యూ, అటవీ, పోలీస్ అధికారులు అక్రమ ఇసుక రవాణా కట్టడికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అటవీ ప్రాంతంలోకి వెళ్లకుండా చర్యలు

వాహనదారులు అటవీ ప్రాంతాల్లోకి వెళ్లకుండా చర్యలు చేపట్టాం. ఇసుక తరలించినట్లు తెలిస్తే ప్రజలు మాకు సమాచారం ఇవ్వాలి. అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వాహనాలను సీజ్ చేస్తాం. ఇసుక దందా చే సే వా రిపై తమతోపాటు పోలీసు, రెవెన్యూ అధికారులు కూడా చర్యలు తీసుకోవచ్చు.

– వినాయక్, ఎఫ్ఆర్‌వో, ఖానాపూర్

అక్రమ రవాణాను ఉపేక్షించం

ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు. గ్రామాల్లో ఇసుక దందా జరిగినట్లు తెలిస్తే ప్రజలు పోలీసులకు చెప్పాలి. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. వెంటనే వారిపై చర్యలు తీసుకుంటాము. అవసరమైతే మైనింగ్ అధికారులకు రాసి భారి జరిమానా పడేలా చూస్తాము. అక్రమ దందాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు.

– లింబాద్రి, ఎస్సై, ఖానాపూర్

నేటి నుంచి హరినామ సప్తాహం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు

భైంసా: బాసరలోని శ్రీకృష్ణ దేవాలయంలో సోమవారం నుంచి అఖండహరినామ సప్తాహం ప్రారంభం కానున్నట్లు ఆలయ అర్చకులు భూమన్నయాదవ్ తెలిపారు. ఆదివారం బాసరలో కమిటీ సభ్యులతో కలిసి సప్తాహం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగవతం, హరినామపారాయణంతోపాటు విశేష పూజలు జరుగుతాయని తెలిపారు. రోజు స్వామివారి ఆలయంలో అభిషేకం, అర్చన, చండీహోమం నిర్వహిస్తున్నామని.. సమీప ప్రాంతాల భక్తులు తరలివచ్చి పాల్గొనాలని కోరారు.

అడవుల సంరక్షణ మనందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న డీఆర్వో ప్రకాశ్

కడెం: అడవుల సంరక్షణ మనందరి బాధ్యతని డిప్యూటీ రేంజ్ అధికారి డి.ప్రకాశ్ అన్నారు. ఆదివారం మండలంలోని కల్లెడ గ్రామంలో అడవుల్లో అగ్ని ప్రమాదాల ఆరికట్టేందుకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలతో వన సంపదకు నష్టం వాటిల్లడంతోపాటు వన్యప్రాణులకు ముప్పు పొంచి ఉందన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవో ప్రసాద్, సర్పంచ్ లావణ్య, ఉపసర్పంచ్ దుర్గన్న తదితరులున్నారు.

గాజులపేట్‌లో ముగ్గుల పోటీలు



నిర్మల్‌లో విజేతలతో హిందూవాహిని నాయకులు

నిర్మల్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని హిందూవాహిని మహిళా విభాగం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గాజులపేట్‌లో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా ముగ్గులు వే శారు. అనంతరం న్యాయనిర్ణేతలు ఉత్తమ ముగ్గుల ను ఎంపిక చేసి బహుమతులు అందించారు. కార్యక్రమంలో హిందూ వాహిని మహిళా బాధ్యులు దివ్య, కావ్య, రాధ, హిందూ వాహిని నాయకులు కందుల హరీశ్, మనోజ్, సాయి దేశ్‌పాండే, రంజిత్, విజయ్, రాకేశ్ పాల్గొన్నారు.

కబడ్డీ, వాలీబాల్ పోటీలు

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లి గ్రామంలో ఆదివారం చిన్నారులు, యువకులకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో మండలంలోని పలు గ్రామాల జట్లు పాల్గొన్నాయి. సీనియర్ కబడ్డీలో లక్ష్మణచాందకు చెందిన ముత్యం జట్టు గెలుపొందింది. విజేతలకు సోమవారం బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు ఎస్‌టీ రాజేశ్వర్ తెలిపారు.

భైంసా ఎంపీపీకి సన్మానం



ఎమ్మెల్యే రామారావ్‌తో రజాక్, నాయకులు

భైంసాటౌన్: భైంసా ఎంపీపీగా ఎన్నికైన అబ్దుల్ రజాక్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీపీల సంఘం రాష్ట్ర ఫోరం అధ్యక్షులు, ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సన్మానించారు. పట్టణంలోని ఎస్ఎస్‌కాటన్‌లో ఆదివారం ఎమ్మెల్యే రామారావు పటేల్ సమక్షంలో రజాక్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల్లో మొదటి మండల పరిషత్ పీఠం బీజేపీ కైవసం చేసుకోవడం గర్వకారణమన్నారు. కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే రామారావు పాటిల్‌కు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేసి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు. సత్యనారాయణరెడ్డి, నరేశ్, అశోక్, వంశీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం



మామడ: పొన్కల్‌లో శోభాయాత్ర చేస్తున్న భక్తులు



మామడ: కల్యాణం చేస్తున్న అర్చకులు



కుంటాలలో..

మామడ: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పొన్కల్ శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం గోదారంగనాథుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. పోతారం, అనంతపేట్ గ్రామాల్లోని భక్తులు మంగళహారతులతో పట్టువస్త్రాలు, తలంబ్రాలు, తాళి, మెట్టెలు తీసుకు రాగా.. వారికి పొన్కల్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. విగ్రహాలను అలంకరించి వేదపండితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ కళ్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, లింగన్న, నర్సారెడ్డి, మనోహర్ ఉన్నారు.

కుంటాల: మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీకృష్ణ ఆలయంలో ఆదివారం శ్రీ గోదారంగనాథుల క ల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి అమ్మవార్లకు అభిషేకం, అలంకరణ, గణపతి, గౌరీ తదితర పూజాది కార్యక్రమాలు అర్చకుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిపించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదం పంపిణీ చేశారు.

గ్రామాల్లో క్రికెట్ పోటీలు ప్రారంభం



బీర్నందిలో పోటీలు ప్రారంభిస్తున్న నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని కుమురంభీం చౌరస్తాలోని మినీస్టేడియంలో అభినవ సర్దార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ పోటీలు ప్రారంభించారు. బీజేపీ నాయకుడు, సినీ నటుడు అభినవ సర్దార్ కేతావత్ పోటీలకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నాడు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలతో పాటు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతులను అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో క్రీడాకారులకు భగవద్గీత పుస్తకాలు అందిస్తామని పేర్కొన్నారు. ఆయా వార్డులకు చెందిన 12 జట్లు పోటీ పడుతున్నాయి.

ఖానాపూర్: మండలంలోని బీర్నందిలో ఆదివారం జై సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నాయకులు ప్రారంభించారు. మొదటి బహుమతి రూ.20వేలు, రెండో బహుమతి రూ.10వేలు అందజేయనున్నట్లు దాత భుక్యా వినోద్ నాయక్ ప్రకటించారు. పోటీల ప్రారంభోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సాగి లక్ష్మణ్‌రావు, వాల్ సింగ్, గోపాల్, శివ్‌లాల్, రాంచందర్, రాజు, వసంత్, ప్రేంసింగ్, శ్రీకాంత్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

మండలంలోని బాదన్‌కుర్తి గ్రామంలో పార్శపు దత్తాత్రేయ జ్ఞాపకార్థం క్రికెట్ పోటీలు నిర్వహించారు. బాదన్‌కుర్తి పంచాయతీలోని చింతల్‌పేట్‌కు చెందిన భజరంగ్‌దల్ జట్టు విజేతగా నిలిచింది. కార్యక్రమంలో సర్పంచ్ పార్శపు శ్రీనివాస్, ఉపసర్పంచ్ మాదాస్తు నవీన్, ఎంపీటీసీ శనిగారపు శ్రావణ్ తదితరులున్నారు.

ఘనంగా భోగి పండుగ



ఖానాపూర్‌లో బసవన్న వద్ద చిన్నారులు



లక్ష్మణచాందలో ముగ్గు వేస్తున్న చిన్నారులు



కుంటాలలో..

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలవ్యాప్తంగా భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తమ ఇళ్ల లో గిళ్లను రంగవల్లులతో తీర్చిదిద్దారు. భ క్తులు ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు.

లక్ష్మణచాంద: మండలంలో ఆదివారం భోగి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆడబిడ్డలు ఉదయాన్నే ఇంటి ముందు రంగుల ముగ్గులు వేశారు. అందులో గొబ్బెమ్మలు, రేగుపండ్లు, జీడిపండ్లు, చెరుకు గడలను ఉంచి ప్రత్యేక పూ జలు చేశారు. అనంతరం యువకులు గాలిపటాలతో సందడి చేశారు. ఈసందర్భంగా పెద్దలు చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు.

కుంటాల మండలంలో..

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం భోగి పండుగ ఘనంగా నిర్వహించారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నపిల్లలు పతంగులు ఎగురవేస్తూ ఉత్సాహంగా గడిపారు.

అటెన్షన్ ప్లీజ్.. గుంతతో పొంచి ఉన్న ముప్పు



లోకేశ్వరం: మండలంలోని రాయిపూర్‌కాండ్లీ నుంచి ఎడ్‌బిడ్ వెళ్లే మార్గంలో భారీ వర్షాలకు కల్వర్టు వద్ద రోడ్డు కోతకు గురైంది. దీంతో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. గుంతను పూడ్చి, కల్వర్టు పైప్‌ను సరి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: రఘువంశీ, పీఆర్ ఏఈ, ఫోన్: 95506 07360

ఓటరు నమోదుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఖానాపూర్: పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో ఓటరు నమోదుపై ఆదివారం కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఓటరు నమోదులో భాగంగా సీప్(స్పెషల్ ఓటర్ ఎలక్టోలర్ ఎడ్యుకేషన్ ప్రో గ్రాం) కార్యక్రమాన్ని ము న్సిప ల్ సిబ్బంది, బీఎల్‌వోలు చేపట్టారు. 18 ఏళ్ల నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జన్నారపు శంకర్, మోహన్, ఏడీఎంసీ సురేశ్‌జాదవ్, మెప్మా సిబ్బంది సట్ల రాజు, శ్రీలత, నారాయణ, రాజేందర్, రమేశ్, రాజలింగం, వరలక్ష్మి, లావణ్య తదితరులు ఉన్నారు.